# బాధ్యతాయుతమైనది మాతృహృదయం

## - నేడు అంతర్జాతీయ మాతృదినోత్సవం

**బెంగళూరు, మే 7 (ఆంధ్రజ్యోతి):** అంతర్జాతీయ మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల సాధకులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఏటా మే రెండో ఆదివారంను అంతర్జాతీయ మాతృదినోత్సవంగా ఆచరిస్తున్నారు. తల్లిదండ్రులను దైవాలుగా భావించే సంప్రదాయం మన దేశంలో ఉంది. అయితే పాశ్చాత్యదేశాలలో పిల్లలు ఎదగగానే తల్లిదండ్రులను వీడి స్వతంత్రంగా జీవిస్తారు. ఈ తరుణంలో తల్లికోసం ఒకరోజును కేటాయించాలనే ఉద్దేశ్యంతో దినోత్సవాన్ని ఆచరిస్తున్నారు. ఇందులో భాగంగానే దేశంలోనూ కొనసాగుతోంది. సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అయితే మాతృ హృదయం మరింత బాధ్యతాయుతమైనదని నగరానికి చెందిన ప్రముఖ వ్యాపార, కంపెనీల ముఖ్యులు అభిప్రాయపడ్డారు. ఉద్యోగ బాధ్యతతోపాటు సమాజంలో సమస్యలు ఎదుర్కొంటూనే కుటుంబానికి అండగా ఉంటూ తమ పిల్లల పట్ల ప్రత్యేకత అనిపించుకునేలా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ ఉత్పత్తుల కంపెనీ సెక్యూర్ ఐస్ బిజినెస్ ఆపరేషన్స్ చీఫ్ ఉమా పెండ్యాల అభిప్రాయం మేరకు ఉద్యోగంలో ఉన్నా ఇంట్లో ఉన్నా పిల్లల బాధ్యత ప్రత్యేకమే అన్నారు. విధి నిర్వహణలో ఉన్నా టైం టేబుల్ ప్రకారం పర్యవేక్షణ తప్పదన్నారు. సామాన్య తల్లిగా సంతోషం ఉందని అయితే ఓ కంపెనీకి ముఖ్యురాలిగా ఉన్నప్పుడు మరిన్ని బాధ్యతలు తప్పవన్నారు. ఐఐటీ బెంగళూరు ప్రొఫెసర్ మీనాక్షి డిసౌజా



అభిప్రాయం ప్రకారం సంపాదించే మహిళ కుటుంబానికి మాత్రమే ఆస్తి కాదని, సమాజానికి ఓ శక్తిలాంటి వారన్నారు. వృత్తి జీవనంలో అత్యాధునికత, సురక్షిత, నిర్ణయాత్మకమైన సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నానని ప్రస్తుతం ఐఐటీలో అధ్యాపకురాలిగా యువ ప్రతిభావంత మనస్తత్వాలను అర్థం చేసుకునేలా వ్యవహరించాల్సి ఉందన్నారు. నా పిల్లలు ఎలా ఉన్నారనేది ముఖ్యమేనని అంతకుమించి నా విధి నిర్వహణ కూడా మరింత మందికి బాధ్యతగానే ఉండాలన్నారు. పీఆర్ ప్రొఫెషనల్ షైదిలి జే నిర్వాణ్ అభిప్రాయం మేరకు తల్లి అంటే స్వాభావికంగా పిల్లల పట్ల ప్రేమానురాగం నిరంతరం చూపేవారన్నారు. వ్యక్తిగత, వృత్తిపరమైన అంశాలలో సమతుల్యత పాటించక తప్పదన్నారు. ఫ్యాన్ ఆర్ట్ రిటైల్ కంపెనీ వ్యవస్థాపకురాలు సంగీత లాలా అభి ప్రాయం మేరకు మహిళలు ఏకకాలంలో భిన్నమైన పాత్రలను పోషిం చగలరని, వారు ఒత్తిడికి గురి కారన్నారు. అన్నింటినీ నిభాయిస్తామనే మన స్థితి వారిలో అధికమన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అగ్రగణ్యులుగా మహిళలు ఉండడం సంతోషకరమన్నారు.